RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 60 పేజీలు - 08 మంగళవారం 27 జనవరి 2026

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

● జూబ్లీహిల్స్‌లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26 :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు .





ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ

పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని

## ప్రత్యేక ఆకర్షణగా

# మోడీ తలపాగా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 26:**దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్



- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26 :** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని..



ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడిం చారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ మిగతా2లో...

## అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 26 :** దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి మిగతా2లో...

## అమరావతిలో వేడుకలు

# అభినందనీయం

### రాజ్యాంగస్ఫూర్తితో ఎపిలో అభివృద్ధి

### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**తొలి అక్షరం/అమరావతి,జనవరి 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర మిగతా2లో...

## రాజ్యాంగాన్ని

# కాలరాసిన ఇందిర

అదేబాటలో కాంగ్రెస్ పాలకులు: బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26 :** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మిగతా2లో...




## మేడారం జాతరకు

# ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నం

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను

# బొందపెట్టాలి

● బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు:

కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26 :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజక వర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ

మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

(మొదటి పేజీ తరువాయి)

మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

**ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు**

**ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత**

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26 :** స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు-మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జివో సవరణ.. సవరణ జీవో నెంబర్ 103 జారీ



**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 26 :** ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

# ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

(మొదటి పేజీ తరువాయి)

వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోదీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# అమరావతిలో వేడుకలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చున్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**తొలి అక్షరం/సిద్దిపేట,జనవరి 26:** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. హుస్నాబాద్ నుండి ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు జాతర ముగిసే వరకు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

**● బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26 :** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# తండ్రి ఖాకీ నిబద్ధత.. తనయుడి సైనిక వందనం!

**● ప్రజా రక్షణలో తండ్రి.. దేశ రక్షణలో నేనున్నానంటున్న చిట్టి సైనికుడు!**

**● త్రివర్ణ పతాకం సాక్షిగా అద్వైత్ సెల్యూట్.. ● కర్తవ్యానికి ప్రాణం..**

**దేశభక్తికి రూపం: తాడూరి కార్తీక్ వారసుడి అపురూప దృశ్యం!**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 26:** గణతంత్ర వేడుకల వేళ మామునూరు పోలీస్ క్యాంపులో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఆ దృశ్యం చూసిన ప్రతి కన్నూ ఆనందంతో మెరిసింది, ప్రతి హృదయం దేశభక్తితో ఉప్పొంగింది. విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమాజ రక్షణే ధ్యేయంగా పనిచేసే పోలీస్ అధికారి తాడూరి కార్తీక్, తన ముద్దుల తనయుడు అద్వైత్ చేసిన పనికి గర్వంతో మురిసిపోయారు. **భారతమాత మురిసేలా.. చిట్టి సైనికుడి విన్యాసం:** బుజ్జి అద్వైత్ సైనిక దుస్తులు ధరించి, తలపై టోపీ పెట్టి, చిన్ని చేతులతో జాతీయ జెండాను పట్టుకున్న తీరు చూస్తుంటే సాక్షాత్తు భారత మాతే మురిసిపోయినట్లుగా ఉంది. కవాతు చేస్తున్న సైనికుడిలా గంభీరంగా నిలబడి ఆ చిన్నారి చేసిన 'సెల్యూట్', చూపరులను కట్టిపడేసింది. తండ్రి ప్రజా రక్షణలో ఉంటే, తనయుడు దేశ రక్షణకు సిద్ధమన్నట్లుగా ఉన్న ఈ దృశ్యం ఆ ప్రాంగణమంతటా కొత్త ఉత్తేజాన్ని నింపింది. **మెరిసిన ఆనందం.. పెరిగిన నమ్మకం:** తన వారసుడు త్రివర్ణ పతాకాన్ని చేతబూని అలా నిలబడటం చూసి తండ్రి కార్తీక్ కళ్ళలో మెరిసిన ఆనందం, రేపటి తరం పట్ల ఉన్న నమ్మకాన్ని చాటిచెబుతోంది. క్రమశిక్షణ గల తండ్రి పెంపకంలో, దేశభక్తే ప్రాణంగా పెరుగుతున్న అద్వైత్ తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇది కేవలం ఒక చిన్నారి వేషధారణ కాదు, **భవిష్యత్తు భారతావని పట్ల ఉన్న ఒక ఆశావహ దృక్పథం.** ఈ అద్భుతమైన సన్నివేశం చూసిన ప్రతి ఒక్కరూ అద్వైత్ దేశభక్తికి ఫిదా అవుతున్నారు. "తండ్రికి తగ్గ తనయుడు" అంటూ సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. మామునూరు గడ్డపై ఆవిష్కృతమైన ఈ దృశ్యం, కర్తవ్యం మరియు దేశభక్తికి ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిపోయింద.

# పోలీస్ స్టేషన్ తహసీల్దార్ ఎంపీడీఓ కస్తూరిభాగాంధీ పాఠశాల కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**- జెండా ఆవిష్కరణ చేసిన ఎస్ ఐ ప్రమోద్ కుమార్ గౌడ్. తహసీల్దార్ ఎంపీడీఓ వేణుమాధవ్ కస్తూరిభాగాంధీ ప్రిన్సిపాల్ స్రవంతి**



**పెద్దవంగర జనవరి 26 తొలి అక్షరం** మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్ తహసీల్దార్ ఎంపీడీఓ కస్తూరిభాగాంధీ పాఠశాల లో జరిగిన ఘనతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతు వేదికపై ఉన్న పెద్దలకు, గౌరవనీయులైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నా దేశ భవిష్యత్తు అయిన నా తోటి యువతీ యువకులకు మనం భారత మాత ముద్దుబిడ్డలుగా, సగర్వంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాం.మన రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశాలను అందిపుచ్చుకుంటూ, ప్రపంచ పటంలో భారతదేశం తన స్థానాన్ని నిలబెట్టుకోవాలని మన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని ఈ సందర్భంగా మనం స్మరించుకోవాలి అన్నారు. రిపబ్లిక్ డే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ వెనుక ఎందరో అమరవీరుల త్యాగాలు ఉన్నాయి. వారి ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు మండల ప్రజలకు పజాప్రతినిధులకు అధికారులకు శుభాకాంక్షలు తెలియచేసారు

# డాక్టరేట్ రామ్మూర్తికి ఘన సన్మానం



**పెద్దవంగర; జనవరి 26 తొలి అక్షరం:** ఇటీవల డాక్టరేట్ పొందిన పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రామ్మూర్తికి ఘనంగా సన్మానం చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ వడ్డేకొత్తపల్లి వార్డు సభ్యుడు అయిన కుమ్మరి రామ్మూర్తి జర్నలిజం, సామాజిక సేవా కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా సోమవారం వడ్డేకొత్తపల్లి గ్రామపంచాయతీ నందు స్థానిక సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు, ఉపసర్పంచ్ ఎర్రగోర్ల రమేష్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కారం చేశారు.డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ నాకు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం అని, తద్వారా గ్రామానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు దక్కుతాయని, సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, కారోబార్ పరుశరాములు, ప్రెస్ క్లబ్ సభ్యులు కందుల బుచ్చన్న, గుల్లపల్లి సదానందం, తులసి వేణు, రాయరపు రాజు, నాయకులు గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, కేశబోయిన రామరాజు, యాకన్న, గద్దల యాకన్న, యూత్ నాయకులు శ్రీరామ్ నవీన్, కేశబోయిన సోంబాబు, దంతాలపల్లి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో దేశభక్తి వెల్లువ

**● ఘనంగా గణతంత్ర దినోత్సవ జాతీయ జెండా వందన కార్యక్రమం**

**● అధికారులు, కాలనీ నాయకులు, నివాసితుల విస్తృత పాల్గొనింపు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 26:** బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండా వందన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ ఎం.డి. సబేర్ అలీ, సహాయ మున్సిపల్ కమిషనర్ రమేష్, పన్నుల తనిఖీ అధికారులు జంగమ్మయ్య, మధుసూదన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.జాతీయ జెండా వందన కార్యక్రమాన్ని బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ సొసైటీ చైర్పర్సన్ ఎం.డి. ఫార్జనా సలీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ దమయంతి బిపిన్, ప్రధాన కార్యదర్శి ఎం.కే.జీ రాజు, ఖజానాదారు షేక్ అజ్మీరా హైమద్‌తో పాటు కమిటీ సభ్యులు షాహిన్ శర్మ, రమేష్, హైమద్, సలీమ్, వెంకట్ రావు, లజరస్, నర్సింహా, ఇక్బాల్, వినయ్, భాస్కర్ చారి, పాల్గుణ చారి, రవి, ప్రదీప్, గంట రాము, గంగమ్మ, బాలకృష్ణ, తబశుభం, కృష్ణ, డేవిడ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనతంత్ర దినోత్సవ వేడుకలో సర్పంచ్‌కు అవమానం




**పెద్దవంగర జనవరి 26 తొలి అక్షరం:** మండలంలోని వడ్డేకొతపల్లి గ్రామంలో జెడ్పి హెచ్ ఎస్ ఎస్ పాఠశాలలో సర్పంచ్ కు అవమానం జరిగింది. ఘనతంత్ర దినోత్సవ వేడుకలో గ్రామ సర్పంచ్ దంతలపెల్లి పరశురాములు ముఖ్య అతిగా గౌరవించాల్సిన సందర్భములో పాఠశాలలో పాఠాలు చెప్పే ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి వారిని కొబ్బరికాయ కొట్టిన తర్వాత జెండా ఆవిష్కరణ అనంతరం ఎదురుగా వేసిన కుర్చీలలో కూర్చుండబెట్టి అర్ధ గంట సేపు ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి ప్రసంగాలు చేయడం వారిని అవమాన పరిచ్చినారు అనీ స్కూల్ నుండి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఆ తరువాత గ్రామపంచాయతి ఆవరణలో జరిపిన ప్రెస్ మీట్ లొ సర్పంచ్ మాట్లాడుతూ స్కూల్ ప్రిన్సిపాల్ పై మండల ఎం ఈ ఓ కు తనపై జరిగిన అవమానంపై ఫిర్యాదు చేస్తామని అన్నారు. ధర్మ పౌరుడిని అవమానపరిచిన ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి పై చర్య తీసుకోవాలని వేలేకరుల సమావేశంలొ తెలియచేసినారు. ఈ కార్యక్రమంలొ ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్. వార్డ్ మెంబర్స్. గద్దల నాగలక్ష్మి యాకయ్య. కేశబోయిన రేణుక రామరాజు. మాజీ ఉపసర్పంచ్. మొర్రిగాడుదుల శ్రీనివాస్. కుమార్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అతి ఉత్కృష్ట అవార్డు పొందిన నోముల నరసయ్య ఆర్ఐ కొండాపూర్ గ్రామానికి గర్వకారణం మా నరసన్న





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల నరసయ్య ఆర్ ఐకొండాపూర్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అతి ఉత్కృష్ట అవార్డు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమాండెంట్ ఎం రామకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారుఅనంతరం కమాండెంట్ ఎం. రామకృష్ణ మాట్లాడుతూ నోముల నరసయ్య సేవలు చాలా ప్రశంసనీయమైనమని ఇతరులకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించినారు ఆయన కృషి అంకిత భావం పట్టుదలతో పని చేశారని తెలిపినారు ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొని అభినందించినారు. నీర్నంల గ్రామానికి ఇంత గొప్ప అవార్డును తీసుకొచ్చిన నోముల. నరసయ్య పట్టుదలను చూసి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు పట్టుదలకే మారుపేరుగా ఆయన కుటుంబం గ్రామానికి ఆదర్శంగా నిలిచినది గ్రామంలో ఎన్నో కష్టాలను ఎన్నో బాధలను అనుభవించి అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతూ ఒక పూట పనికి పోతూ రాత్రిపూట దీపం కింద పుస్తకాలను చదువుతూ తన కుటుంబం ఆర్థిక స్థితిగతులను మార్చాలని సంకల్పంతో గ్రామంలో ఉన్న యువకులకు ఆదర్శంగా నిలవాలని ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించిన తర్వాత అంచలంచలుగా ఎదిగి తాను వెళ్లే మార్గంలో ఎంతో మంది గ్రామ యువకులకు ఆదర్శంగా నిలిచి వారికి ఉద్యోగాలు రావడంలో మంచి మార్గంలో ఉండడానికి ఆయన జీవితం ఒక ఆదర్శంగా మారినది ఆయనను ఇన్స్పిర్గా తీసుకొని గ్రామంలో సుమారు 20 కి పైగా పోలీసు ఉద్యోగాలు పొందారు అంటే ఆయన పట్టుదలకు ఆయన కమిట్మెంట్ కు నిదర్శనం స్వయాన ఆయన కుటుంబంలో ఐదు ఉద్యోగాలు ఉన్నాయి అంటే ఎంత కమిట్మెంట్తో పని చేస్తున్నారు నేడు కొండాపూర్ ఆర్ ఐ గా పని చేస్తూ కేంద్ర ప్రభుత్వం యొక్క అవార్డును తీసుకోవడం గొప్ప విషయమని గ్రామానికి గర్వకారణమని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

# అంబరాన్ని అంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/మేడిపల్లి/ జనవరి 26:** మేడిపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అమ్మరాన్నంటాయి. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు విద్యాసంస్థలు ఆస్పత్రులు యువజన సంఘాల కార్యాలయాలు కుల సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతి నేతలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ ర్యాలీ నిర్వహించగా, వివేకానంద విద్యాపీట్ పాఠశాలలో విద్యార్థులు జాతి నేతల వేషధారణలో ఆకట్టుకున్నారు.

# కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకావిష్కరణ



**తొలి అక్షరం/కొత్తూరు, జనవరి 26:** కొత్తూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సీఐ నర్సయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్య వ్యవస్థను గుర్తు చేస్తూ మహోతరమైన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యశిలారెడ్డి, గోపాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సప్పగూడ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 26:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామ పంచాయతీ,పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ , గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది.వేడుకల్లో భాగంగా విద్యార్థులచే దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరిని ఆకట్టుకున్నారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి పౌరుడు గౌరవంగా నిర్వర్తించాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి పంచాయతీ కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, విద్యా ప్రగతి వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.గ్రామ దర్శి మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, యువత దేశ నిర్మాణంలో ముందుండాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం అందచేసిన యువ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** సర్పంచ్ ఎన్నికలలో విక్రమ్ గెలుకోసం కృషిచేసిన నాగు.ప్రభాకర్ అకాలమరణం చెందారు. ఆయన మృత్తుదేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ 10000 /-రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ 5000/-ఆర్థికసహాయం అందించారు. సీనియర్ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## దుబ్బాక గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో భారీ తిరంగ ర్యాలీ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుబ్బాక గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకంతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. మూడు రంగుల జెండాతో దుబ్బాక గ్రామం పండగ వాతావరణం సంతరించుకుంది. 100 మీటర్ల పొడవు గల జాతీయ పతాకాన్ని విద్యార్థులు,యువకులు, గ్రామ ప్రజలు పట్టుకొని ప్రధాన రోడ్డు వెంట ప్రదర్శనగా వెళ్లి వార్డుల వెంట జాతీయ పతాకాల ఆవిష్కరణ చేయడం జరిగింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశభక్తిని యువత విద్యార్థులు పెంపొందించుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ, ఉప సర్పంచ్ గుండాల రమేష్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## బంజరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

● చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్.



**తొలి అక్షరం /నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామపంచాయతీలో 77వ, భారత గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని, బంజర పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఎన్నికైన బంజరు పల్లె గ్రామ సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ తొలిసారిగా పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, బంజరు పల్లె గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్దే ద్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎర్ర సుజాత రాజు, వార్డు మెంబర్లు మహేశ్వరి ,శీను, మౌనిక ,ఉప స్వామి, స్వాతి, వీరస్వామి రామచంద్రం పాల్గొన్నారు. మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు తీర్మాలు, మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బోధనతో విద్యార్థులకు మేలు

● మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట, జనవరి 26:** విద్యార్థులకు డిజిటల్ విద్యను అందిస్తే పోటీ ప్రపంచంలో ముందుంటారని వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాసులు బోధించడం కోసం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి 30 వేల రూపాయల తన సొంత నిధులతో స్మార్ట్ టీవీని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్య ద్వారా విద్యార్థులకు ఆడియో-విజువల్ లెర్నింగ్ మెటీరియల్, జాతీయ స్థాయి పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందనీ అభిప్రాయపడ్డారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని, మేధోశక్తిని పెంచేందుకు తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్, ఉప సర్పంచ్ మిరియాల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పళ్ళే మోహన్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో జెండా ఆవిష్కరణ

● చేసిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా స్థానిక నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం హమాలీ కార్మికులకు యూనిఫామ్ లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, చల్లా శ్రీపాల్ రెడ్డి, పాపి రెడ్డి, మెరుగు విజయ్, రగోత్తం రెడ్డి,కొనిజెటి బిక్షపతి మార్కెట్ డైరెక్టర్ లు దొడ్డ విజయ్,తాల్లూరి నర్సింహా స్వామి రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్లకొమురయ్య, కొన్సత్ నైజాం,జమ్ముల సోమయ్య బొమ్మెరాబోయిన రమేష్ మహ్మద్ ఖలీల్, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మినన్ రావు మరియు వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు వ్యాపారస్తులు కార్యాలయ సిబ్బంది మరియు దాడువాయ్ లు హామలి కార్మికులు పాల్గొన్నారు.

## చెరువు ముందు తండా గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

● లంబాడా సంప్రదాయ దుస్తులలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్







**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా చెరువు ముందు తండా లంబాడ గ్రామపంచాయతీ గాను లంబాడా సాంప్రదాయ దుస్తులలో సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనాదిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను ఆచారాలు కనుమరుగవుతున్న క్రమంలో లంబాడ సంస్కృతి, దుస్తులు ఆచార, సంప్రదాయాలను ముందు తరాల వరకు అందించే విధంగా సాంప్రదాయ దుస్తులలో కొత్త గ్రామపంచాయతీలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు రాంబాబు, బిక్కు, తదితరులు పాల్గొన్నారు

## ఆరే సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** కొమ్మాయిగూడెం గ్రామం లోఆరే సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర మొట్టమొదటిసారిగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఆరే సంగం అధ్యక్షుడు చీమలపాటి జగదీష్ , ఆరే కులం సభ్యులు ఈ కార్యక్రమంలో కోమ్మయిగూడెం గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఉప సర్పంచ్ తీర్పాల ఐలయ్య వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా లి గంగుల పూలమ్మ శ్రీనివాస్ రెడ్డిలి జ్ఞాపకార్థం నిన్న నిర్వహించిన ముగ్గుల పోటీలను నిర్వహించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించుకొని వారికి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది, మొదటి బహుమతిలికట్ట సాత్విక కుమార్ లి5016/-ద్వితీయ బహుమతిలి నోముల పల్లవి 3016/- తృతీయ బహుమతిలి సుర్వి స్వప్న (సోని)1516/-విజేతలుగా నిలిచినటువంటి వారికి గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవల శ్రీశైలం యాదవ్, 1 వ వార్డు సభ్యురాలు శానకొండ రవళి శ్రవణ్ కుమార్, 2 వ వార్డు సభ్యురాలు పోయింది ఐలమ్మ మల్లేష్, 3 వ వార్డు సభ్యులు శానకొండ మల్లికార్జున్, 4 వ వార్డు సభ్యురాలు కట్ట సాత్విక కుమార్, ఏడవ వార్డు సభ్యులు చిన్నపాక రమేష్, ఎనిమిదవ వార్డు సభ్యురాలు నోముల ఉమాదేవి నరసింహ, 9వ వార్డు సభ్యులు పెరుమాండ్ల నవీన్ కుమార్, పదో వార్డు సభ్యులు నాగటి ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పాఠశాల చైర్మన్ నాగటి సునీత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, మాజీ సర్పంచ్ గంగుల వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రతి ఒక్కరు కూడా గట్టి పోటీనిచ్చారు మూడు బహుమతులను నలుగురికీ ఇవ్వటం జరిగింది సుర్వి ఉమా 1016/-కోయగూర రమ్య 1016/-ఆవుల నవ్య 1016/-అదేవిధంగా మొదటి వయసుతో సంబంధం లేదు అని చెప్పగానే, చిన్నపిల్లలు కూడా ముందుకు వచ్చి పోటీలలో పాల్గొన్నారు వారిని కూడా గుర్తించి వారికి కూడా ప్రోత్సకంగా నలుగురు పిల్లలకు బహుమతులను అందజేయటం.ముగ్గుల పోటీలలో పోటీ చేసిన మిగతా 47 మందికి కూడా బహుమతులను ఆందజేయటం జరిగింది,

## పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా...

● గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** సర్పంచ్ లకు ఇచ్చే జీతం తీసుకోనని బడికోసం ఉపయోగిస్తాననే ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న లిసర్పంచ్ గర్ధాస్ విక్రమ్ . ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల కొరత ఉందని,వాలంటీర్ ని నియమించి సర్పంచ్ కివచ్చే జీతం నుండివాలంటీర్ కి 5000/-రూపాయలు జీతం గా ఇస్తానని ప్రకటించారు. ప్రభుత్వపాఠశాలలు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఉండాలని సర్పంచ్ తమ పిల్లలను ప్రభుత్వపాఠశాల లో చేరుస్తున్నానని గ్రామ ప్రజల సమక్షంలో ప్రకటించారు.సర్పంచ్ నిర్ణయాని స్వాగతిస్తూ సన్మానంచేశారు. పూర్వవిద్యార్థులు పాఠశాలఅభివృద్ధికి విరాళాలు ప్రకటించారు, ఉపసర్పంచ్ నల్లజయసుధస్వామి, వార్డ్మెంబెర్లు,ధాతలు, యువకులు,ఉపాధ్యాయులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మోత్కూల గూడ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు








**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 26:** నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ పంచాయతీ,పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ , గ్రామ పంచాయితీ కార్యదర్శి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,(ఏఏపిసి) చైర్మన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. వేడుకల్లో భాగంగా విద్యార్థులచే దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరిని ఆకట్టుకున్నారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి పౌరుడు గౌరవంగా నిర్వర్తించాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి పంచాయతీ కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, విద్యా ప్రగతి వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పలువురు మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, యువత దేశ నిర్మాణంలో ముందుండాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగన్నగూడ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆటల పోటీలు, రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి దేశభక్తి వాతావరణాన్ని సృష్టించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష అధ్యక్షతన ముగింపు కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా సర్పంచ్ విక్రమ్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రామ పాలకవర్గం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత పాఠశాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఎన్నో సంవత్సరాలుగా పెయింటింగ్ చేయని పాఠశాల భవనానికి తాజాగా రంగులు వేయించినట్టు తెలిపారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు,దేశ సంపద అని పేర్కొంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు.ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ...ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు.ఉపసర్పంచ్ పల్లె హనుమంత్ మాట్లాడుతూ... గంగన్నగూడ గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరపడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో, దేశ ప్రగతి పట్ల అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవ అభినందనీయమని చెప్పారు. రామరాజ్యం భావనతో గ్రామ స్వరాజ్య సాధన దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.కొందుర్గు మండలంలోనే గంగన్నగూడ పాఠశాలకు మంచి పేరు రావడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి పౌరుడు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ... గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందన్నారు.పాఠశాల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ విక్రమ్ రెడ్డి, గ్రామస్థులు చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అందుతున్న సహకారం పాఠశాలకు మరింత బలం చేకూరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పద్మారెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, జంగయ్య, పారుకు ఉపేంద్ర, బాలరాజు, పవన్ కళ్యాణ్, నర్సింలు, రవి, రామస్వామి, చిన్న, రాఘవేంద్రర్, మధు, లాలయ్య, కవిత, మధుసూదన్ రెడ్డి, ప్రమీల, బాలమణి,చంద్రశేఖర్, విష్ణువర్ధన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి







**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 26:**వరంగల్ జిల్లా నెక్కొండ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, గరికపాటి కృష్ణ రావు, రావుల భాస్కర్ రెడ్డి,దుగ్గి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు,మల్లంపాటి సంజీవ రెడ్డి,మువ్వా పిచ్చి రెడ్డి,రాపాక శ్రీనివాస్, తంగిరాల మోహన్ రెడ్డి,దుగ్గి రమణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బేతేల్లి మహేష్,ఇదునూరి శ్రీనాద్,మోడమ్ రాజు, వజ్రాల లింగారెడ్డి, ఇదునూరి రామచంద్రర్,బికిరెడ్డి శేషి రెడ్డి,మాలోత్ వీరన్న,గణేష్,రవి, రాజేష్,మాలోత్ రవి, ఇండ్ల కిషోర్ ఇదునూరి కృష్ణ రామరావు, లక్ష్మి నారాయణ వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో కీ ఆహ్వానించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి గారు వీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరడమైనది . ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్,సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి,పాపిరెడ్డి కొణిజేటి బిక్షపతి చల్లా రగోత్తం రెడ్డి డాక్టర్వజ్రాల వెంకట్ రెడ్డి మువ్వా వెంకటేష్ రెడ్డి మెట్టు నర్సింహా రెడ్డి కుమారస్వామి మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ మహమ్మద్ అన్వర్కక్కెర్ల నాగయ్య నంగునూరి భాస్కర్ రావు బానోత్ వీరన్న (చిన్న )వనం యాకంతం కొత్తకొండ గణేష్ విద్యాసాగర్ గ్రామ వార్డు సభ్యులు మెరుగువిజయ్ రావుల మధుకర్ రెడ్డి, చల్లా విష్ణు,మహమ్మద్, అమీర్ ముద్రబోయిన శ్రీకాంత్,రామారపు రాము, గట్ల వరుణ్ బానోత్ శ్రీకాంత్ బోడ జీవన్, పోరండ్ల శ్రీనివాస్,నాదెండ్లప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి అధికారి శ్రీనివాస్‌కు ఉత్తమ ప్రశంసా పత్రం

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న శ్రీనివాస్

### కనీసం మద్దతు ధర సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఉత్తమ సేవా పత్రం

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి విశేష ప్రతిభ కనబరిచిన పలువురు ప్రభుత్వ అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సోమవారం జెండా ఆవిష్కరణ తర్వాత షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి అధికారి శ్రీనివాస్ కు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ.నారాయణరెడ్డి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అయితే విధినిర్వహణలో నిబద్ధత నిక్కచ్చిగా వ్యవహరించె అధికారిగా శ్రీనివాస్ కు మంచి పేరుంది అయితే ప్రశంసా పత్రం అందుకున్న శ్రీనివాస్ జ్యోతి పత్రిక ఇంచార్జ్ బైరమోని మహేష్ తో మాట్లాడుతూ షాద్నగర్ మార్కెట్ కమిటీ కనీసం మద్దతు ధర సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఈ ప్రశంసా పత్రం అందుకున్నట్లు తెలియజేశారు. అయితే ప్రతి సంవత్సరం షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ ఫీజ్ కలెక్షన్ రూపంలో 6 నుంచి 7 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నామని 2024-25 సంవత్సరాని గాను 6 కోట్ల 70 లక్షల రూపాయల మార్కెట్ ఫీజును వసూలు చేయడం జరిగిందని షాద్నగర్ నియోజకవర్గం లోని 6 మండలాలలో గ్రామీణ ప్రాంత రైతులు ఎక్కువగా ఉన్నందున ప్రతి సంవత్సరం పండించే పంటలు అధిక మొత్తంలో మార్కెట్కు తీసుకు వస్తారని వారికి ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్లో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు ఈ సంవత్సరం వరి పండించిన 6 మండలాల్లో రైతులు దాదాపు 2000 మంది ఉన్నారని వారందరికీ కనీస మద్దతు ధర లభించిందని అన్నారు అలాగే ఈసారి పత్తి దిగుబడి అధికంగా ఉన్న నేపథ్యంలో 22,200 మంది రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకొని మంచి మద్దతు ధర పొందారని తెలియజేశారు. షాద్నగర్ మార్కెట్ కమిటీ లో ఈ ఐదు సంవత్సరాలలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా షెడ్లు, సిసి రోడ్లు,షెటర్లు,కవర్ షెడ్లు నిర్మించినట్లు ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిన తర్వాత వాటిని కూడా పూర్తి చేయనున్నట్లు మీడియాకు తెలియజేశారు.

# కుక్కడంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/మాడ్గులపల్లి/ జనవరి: 26:** మండలంలోని కుక్కడం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక సర్పంచ్ వూర ప్రసన్న రాబర్ట్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, విశాఖ ఇండస్ట్రీస్, కస్తూర్బా పాఠశాల, అంబేద్కర్ యువజన సంఘం, ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారనే ఈరోజు మనము గణతంత్ర దినోత్సవ పండుగను జరుపుకుంటున్నామని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం, న్యాయం వంటి మౌళిక సూత్రలే భారత దేశానికి మూలం అని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య , మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి. స్థానిక వార్డ్ మెంబర్లు, మాజీ ఎంపిటిసి పుట్ట పద్మ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా...

- అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి సర్పంచ్ సిరిపురం





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరించినారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడు దొడ్ల అనుష రమేష్ వార్డు మెంబర్స్ సూర్య కళ గాదె శంకరయ్య కోనూరు రమేష్ పున్న. వెంకటేష్ పగడాల లక్ష్మి మోట స్వామి కంకల అర్చన కట్ట భాను గాదె యాదయ్య కృష్ణమాచారి సంగిశెట్టి మహేష్ గ్రామ పెద్దలు బండ శ్రీనివాస్ రెడ్డి ఏళ్ల సంజీవరెడ్డి పున్న. వెంకటేష్ రాపోలు స్వామి గజం సత్యనారాయణ ఏళ్ల వెంకట నరసయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ నగర్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో 77వ, ఘనతశత్ర దినోత్సవాన్ని పూరష్కరించుకొని నెక్కొండ రాజీవ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర జెండా ఆవిష్కరించిన 6వ,వార్డు మెంబర్ మోటం మౌనిక- కృష్ణంరాజు ఈ కార్యక్రమంలో టీపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ,మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ,కుసుమ చెన్నకేశవులు,పోలిశెట్టి భాను ప్రకాష్,చల్ల శ్రీపాల్ రెడ్డి,అన్వర్,రాచకొండ రఘు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,సింగం ప్రశాంత్ రామారపు రాము, వడ్డురి కుమార్ మహ్మద్ పాషా,తాటికాయల యాకయ్య, వార్డు సభ్యులు రావుల మధుకర్ రెడ్డి,రామరాపుశిరీష రాము, అమీర్,ముద్దరబోయిన శ్రీకాంత్,దేవానబోయిన విజేందర్, యాట శ్రావణి వినీత్ వనం యాకంతం,భూక్యా రవి,రావుల తిరుపతి రెడ్డి కక్కర్ల ఐలయ్య,నాగయ్య, ఆమిద్,దుర్గాల కనకయ్య, డాక్టర్ కుమారస్వామి, వడ్డె సూర్యనారాయణ,వడ్డె సంతోష్,మల్లయ్య,అఫ్జల్, షబ్బీర్ భాయ్,సలీం,భాస్కర్,శీను, గప్పుప్ ప్రసాద్ అన్న,వీరన్న, కుక్కల కన్ని పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న శంబాల వెంకన్న యువజన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** రామన్నపేట కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామాజిక కార్యకర్త శంబాల వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనాన్ని అంబేద్కర్ యొక్క జీవిత చరిత్రను వారికి వివరించినారు అంబేద్కర్ ఒక గొప్ప మహానీయుడని భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని తెలిపినారు

# 77వ గణతంత్ర దినోత్సవ గణతంత్ర దినోత్సవం



**తొలి అక్షరం/ నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై జెండా ఆవిష్కరణ చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కార్యాలయం లో చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, గాంధీ విగ్రహం దగ్గర ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్, ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర్లో పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రాజీవ్ నగర్ కాలనీ లో 6వ వార్డ్ సభ్యులు శ్రీమతి మౌటం మౌనిక -కృష్ణ, నెహ్రూ విగ్రహం దగ్గర 5వ వార్డ్ సభ్యులు యాట శ్రావణి -వినీత్ లు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి దుడిమెట్ల కొమురయ్య, మహ్మద్ ఖలీల్ దొడ్డ విజయ్, తాల్లూరి నర్సింహా స్వామి బొమ్మేరాబోయిన రమేష్ కౌన్సత్ నైజాం నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వాకెట్ బండి శివ వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి మెరుగు విజయ్, చల్లా విష్ణు శ్రీకాంత్, రామరాపుశిరీష -రాము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి చల్లా పాపిరెడ్డి చల్లా రగోత్తం రెడ్డి, నేతుల సారంగం కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి షైక్ షబ్బీర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు వజ్రాల వెంకట్ రెడ్డి వనం యాకంతం గంధం సుధాకర్ మహ్మద్ అన్వర్ మహ్మద్ అఫ్జల్ దేవనబోయిన విజేందర్ మహ్మద్ అమీర్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి తాళ్లపెల్లి చెన్నకేశవులు భాస్కర్ విరస్వామి శారయ్య లైశెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జయా కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

- **ముఖ్య అతిథిగా హాజరైన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి/జనవరి 26:** పద్మాక్షి దేవాలయం సమీపంలోని జయా కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ...భారతదేశ 77 సంవత్సరాల రాజ్యాంగం ప్రాముఖ్యత,జాతీయ ప్రజాస్వామ్య విలువలను వివరించారు. రాజ్యాంగ పరిధిలో పనిచేసే దేశ,రాష్ట్ర ప్రజా పరిపాలనల వలన మన దేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉందని తెలిపారు. మన రాజ్యాంగ వలన మన దేశం ఘనతంత్ర సర్వ సత్తాక ప్రజాస్వామ్య రాజ్యాంగ తయారై ప్రజల హక్కులకు ఆటంకాలు లేకుండ ప్రజల జీవన శైలికి అందుతున్న అధిక ప్రాముఖ్యతపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అప్పటి పూజ్య బాపూజీ,నెహ్రూ,అంబేద్కర్ వల్లభాయ్ పటేల్ లాలా లజపతిరాయ,సరోజినీ తదితర మేధావుల ఆలోచనలతో అంబేద్కర్ సారద్యంలో చక్కటి రాజ్యాంగాన్ని మనకు అందించటము వలన మన ప్రజాసామ్యం ప్రపంచానికి మార్గదర్శకంగా ఉందని కొనియాడారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విధ్యార్థులకు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం జయా విద్యాసంస్థల చైర్మన్ డా. టి. నరసింహ రెడ్డి మార్గదర్శకత్వంలో జరిగింది. జయా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రియబోలా,కవిత జయా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/హెచ్‌ఆర్ సయ్యద్ ఇబ్రహీం ఖురేషీ,మహ్మద్ జాఫర్,ఎ. ప్రభాకర్,కె. సురేష్,ఎం.డి. ఫారూక్ అలీ,అధ్యాపకులు,విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చిన్నకోల్పోల్ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **చిన్న కొర్పుల్ సర్పంచ్ భానోత్ అనిత- బద్రు నాయక్**
- **ఉప సర్పంచ్ తొగరు వెంకన్న**

**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పుల్ గ్రామంలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణలో భాగంగా చిన్న కొడుకు గ్రామ సర్పంచ్ బానోత్ అనిత- బద్రు నాయక్, కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ తొగరు వెంకన్న, వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# అప్పలరావుపేటలో మువ్వన్నెల జాతీయపండుగ

- **అట్టహాసంగా గణతంత్ర వేడుకలు**
- **అప్పలరావుపేట సర్పంచ్ ఊడుగుల అశోక్ గౌడ్.**




**తొలి అక్షరం/ నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అప్పలరావుపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగల జరిగాయి. గ్రామ సర్పంచ్ ఉడుగుల అశోక్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. **ఆకట్టుకున్న దాతృత్వం:** గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ మడత శ్రీనివాస్ తన ఉదారతను చాటుకున్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు 'స్పోకెన్ ఇంగ్లీష్' పుస్తకాలను, అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు బహుమతులను సొంత ఖర్చులతో అందజేశారు. ఒక విశ్రాంత ఉపాధ్యాయుడిగా ఆయన విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని సర్పంచ్ మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. **ఉత్సాహంగా క్రీడా విజేతల సత్కారం:** అనంతరం జెడ్‌పీఎస్ఎస్ ( జడ్పీఎస్ఎస్ ) పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు ఉప సర్పంచ్ మాలిబిక్షం, వార్డు సభ్యులతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాలాపనలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **సర్పంచి కాసం మాధవి రాజిరెడ్డి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు**



**తొలి అక్షరం/భూపాలపల్లి ప్రతినిధి/జనవరి 26 :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అందుకు తండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచి కాసం మాధవి రాజిరెడ్డి వారి యొక్క తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 15 వేల రూపాయల విలువగల డిజిటల్ టీవీని విద్యార్థుల యొక్క ఆన్లైన్ క్లాసుల నిర్వహణకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడానికి ఉపయోగపడాలని వారి యొక్క సొంత డబ్బులతో టీవీని అందజేశారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామ ప్రజలందరి ముందు ఓపెనింగ్ చేయడం జరిగింది గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించినటువంటి ఆట పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మాధవి రాజి రెడ్డి,పాఠశాలల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అజ్మీర నందు నాయక్,కాసం సమ్మి రెడ్డి,ములుకోజు సమ్మయ్య,సందదగళ్ళ గల సంపత్,గ్రామ ఉపసర్పంచ్ శ్వేత,వార్డు సభ్యులందరూ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఒంటిప్ప తండా గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు,పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు టీవీని బహుకరించిన సర్పంచ్ కాసం మాధవి రాజిరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎస్ఆర్ యూనివర్సిటీలో ఘనంగా ముగిసిన స్పార్క్‌రిల్ 2026 ప్రో నైట్




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి/జనవరి 26:** ఎస్ఆర్ యూనివర్సిటీ వార్షిక సాంస్కృతిక వేడుకలు స్పార్క్‌రిల్ 2026 మూడో రోజు నిర్వహించిన ప్రో నైట్ కార్యక్రమంతో అట్టహాసంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలు విద్యార్థుల సృజనాత్మకత,ఉత్సాహం మరియు సాంస్కృతిక వైభవాన్ని అద్భుతంగా ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఏ. వరద రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డా. వి. మహేష్,రిజిస్ట్రార్ ప్రొ. పి. వెంకట రమణ రావు, డీన్ ఆపరేషన్స్ & గ్రోత్ ప్రొ. ఆర్. అర్చనా రెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. ఏ.వి.వి. సుధాకర్, మరియు అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. కె. దీప హాజరయ్యారు. ప్రో నైట్ సందర్భంగా వివిధ సాంస్కృతిక క్లబ్‌ల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, గీత, థీమ్ ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలు, అధ్యాపకుల ఉత్సాహం కలిసి క్యాంపస్‌ను పండుగ వాతావరణంతో నింపాయి. విద్యార్థులు, సిబ్బంది అందరూ ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా ఆస్వాదించారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ మరియు ఇంటర్నెట్ సంచలనం పండు మాస్టర్ అందించిన ఉత్సాహభరితమైన ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. అనంతరం ప్రముఖ నేపథ్య గాయకుడు శ్రీరామ్ చంద్ర అందించిన మధురమైన గానప్రదర్శనతో కార్యక్రమం శిఖరానికి చేరుకుంది. ఆయన గానం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి మరపురాని అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్లు ఎల్. రిషింద్రసాయి మరియు ఏ. సంతోషిని రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ వేడుకలకు డా. ఏ.వి.వి. సుధాకర్ (డీన్ స్టూడెంట్ వెల్ఫేర్) మరియు డా. కె. దీప (అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్) కన్వీనర్లుగా వ్యవహరించగా, డా. ధూమల్ సూరజ్ నందకుమార్ పి. రాధాకృష్ణన్, అసోసియేట్ డీన్లు స్టూడెంట్ వెల్ఫేర్, సహ కన్వీనర్లుగా బాధ్యతలు నిర్వర్తించారు. స్పార్క్‌రిల్ 2026 వేడుకలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే వేదికగా నిలిచి, ఎస్ఆర్ యూనివర్సిటీలో సాంస్కృతిక ఉత్సాహాన్ని మరింత బలపరిచాయి.

# సెయింట్ థెరిస్సా హైస్కూల్లో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ చల్లా మమతా- యాకూబ్ రెడ్డి**



**తొలి అక్షరం/ నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ చల్లా మమత – యాకూబ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎం దేవేందర్,ఎం, రమేష్, వి శ్రీకాంత్, పిఈ టి రాము, లావణ్య, ప్రశాంతి, మౌనిక, కవిత,పుష్పలత, లావణ్య, మాధవి, స్వప్న,అనిత,శ్రావణి, యామిని, రాణి, అఖిల,అర్చన, వార్డెన్ మౌనిక మేడం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందించిన కోళ్ల రామకృష్ణ సర్పంచ్ ఉత్తటూరు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 26:** రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్త టూర్ గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేసి ఉత్త టూరు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులకు సొంత డబ్బులతో విద్యార్థులకు బహుమతులు అందించినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెట్టి కృష్ణ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ చెరుకు వసంత గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ గిరి వార్డు సభ్యులు మల్లెబోయిన పద్మ పోతుల చంద్రకళ మేడి నరసింహ పార్టీ అనిత ఏనుగు అశోక్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గజాలపురం జట్టు ఘనవిజయం: క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి కైవసం



**తొలి అక్షరం/మాడుగుల పల్లి జనవరి: 26:** మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలో గజాలపురం గ్రామం ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. సోమవారం ఫైనల్ మ్యాచ్ గజాలపురం వర్సెస్ మిర్యాలగూడ మధ్య క్రీడా మైదానంలో అత్యంత ఉత్కంఠభరితంగా జరిగింది. క్రికెట్ టోర్నమెంట్‌లో గజాలపురం గ్రామం జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ప్రత్యర్థి జట్టుపై ఘనవిజయం సాధించి ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. టోర్నమెంట్ ఆరంభం నుంచే గజాలపురం ఆటగాళ్లు అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన గజాలపురం జట్టు నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రత్యర్థి జట్టును గజాలపురం బౌలర్లు కట్టడి చేయడంతో విజయం సాధించారు. తమ గ్రామ జట్టు ఘనవిజయం సాధించడంతో గజాలపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడలో పాల్గొన్నవారు టీం కెప్టెన్ నరేష్, సుధాకర్, మధు,రాజేష్, మహేష్, నవీన్ ఉన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలు

**దేశ పరిరక్షణకు భాగస్వామ్యం కావాలి. ప్రిన్సిపల్ నరేందర్**

**యూనిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ నరేందర్, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.విద్యార్థులు మహనీయుల వేషధారణ ప్రదర్శనతో, దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాల ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం దేశ చరిత్రలో అత్యంత



కీలక ఘట్టమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేందర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రసాదించింది. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలే మన ప్రజాస్వామ్యానికి పునాది. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలతో ఎదగాలి. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.అనురాధ మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో జాతీయ గర్వాన్ని నింపే పర్వదినం. విద్యార్థులు మహనీయుల ఆదర్శాలను అనుసరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. న్యూ పవర్ కుంపు కరాటి ప్రదర్శనాలతో నేటితరం బాల



బాలికలను రక్షించుకోవడంలో కీలకంగా మారుతుందని, అలాంటి శిక్షణ తరగతులను పాఠశాలలో భాగస్వామ్యం చేయడం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసించారు. విద్యతోపాటు క్రీడాకారుల రంగాలలో ఎదిగే విధంగా చదరంగం శిక్షణ తరగతులతో ఆలోచన ఆత్మక పరిజ్ఞానం పెంపొందించేలా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ స్కూల్ ఇంచార్జ్, ఉపాధ్యాయులు ,డాన్స్ మాస్టర్ రమేష్ , విద్యార్థులు, న్యూ పవర్ కుంపు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) చదరంగం మాస్టర్ వానరాశి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**• జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు నాయకులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** షాద్ నగర్ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జాతీయ పతాకావిష్కరణ, జాతీయగీతాలాపన తర్వాత రాష్ట్రగీత ఆలాపన చేశారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జెండా ఆవిష్కరణ చేశారు. ముందుగా షాద్నగర్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి ఫోటో దిగారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నేతలు పలు గ్రామాల



సర్పంచులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం విశ్రాంతి ఉద్యోగులకు అల్పాహారాన్ని అందజేశారు అక్కడి నుంచి నేరుగా ఆర్డీవో ఆఫీస్ లో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణలో రెవెన్యూ డివిజనల్ అధికారి సరితతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు అలాగే షాద్నగర్ పట్టణంలోని పలు కాలనీలలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ జెండా ఆవిష్కరణ తర్వాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ జెండా పండుగ వెనుక ఎందరో త్యాగధనుల పోరాటం వలన సిద్ధం చిందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ముఖ్యంగా యువత బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని, సంవిధానంకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. పలు మం డలాలు గ్రామాలలో ప్రజాప్రతినిధులు గణతంత్ర వేడుకలకు హాజరయ్యారు. పలు చోట్ల సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రేక్షకులను అలరించాయి. ఆయా మండలాలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు కలెక్టర్లు ప్రశంసాపత్రాలను అందజేశారు.

# ఒక్కో అక్షరం మార్పుకు దారి తీయాలి: నేషనల్ ఇంటిగ్రేషన్ వేదికపై శంకర్ గళం


**మాజీ కేంద్ర మంత్రి వర్యులు వేణుగోపాల చారి , తొలి శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అవార్డు ప్రధానం**

**నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సెన్స్ అవార్డు అందుకున్న దిర్శనం శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 26:** సంస్కృతి, కళలు, సామాజిక సేవల సమన్వయ వేదికగా పేరొందిన యువ ఆర్ట్స్ థియేటర్ సంస్కృతిక, సామాజిక సేవ సంస్థ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, రిపబ్లిక్ డే సందర్భంగా "నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026" కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, ప్రతిపక్ష నేతగా విశేష సేవలందించిన డా. ఎన్. మధుసూదన చారి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు డా. వేణుగోపాల చారి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతలను బలోపేతం చేసే ఇలాంటి కార్యక్రమాలు నేటి సమాజానికి అత్యవసరమని వారు




పేర్కొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టు, రచయిత దిర్శనం శంకర్ రచనలను ప్రత్యేకంగా ప్రశంసించారు.శంకర్ రచనలు సమాజాన్ని మేల్కొల్పే శక్తిని కలిగి ఉన్నాయని, ప్రత్యేక కథనాల ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ బాధ్యతాయుత జర్నలిజానికి అద్దం పడుతున్నారని అన్నారు. ప్రత్యేకంగా "నేటి మాట" శీర్షికతో శంకర్ రాస్తున్న సంక్షిప్తమైన కానీ ప్రభావవంతమైన వాక్యాలు నిరాశ, నిస్పృహలో ఉన్నవారికి ఆశను నింపుతున్నాయని అభినందించారు. ఆలోచనలను




కదిలించే సరళమైన భాష, భావోద్వేగాన్ని తాకే పదబంధాలు ఆయన రచనలకు ప్రత్యేకతగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సృజనాత్మక కళలకు జీవం పోసే విధంగా శంకర్ అక్షరాలు ఉంటాయని కొనియాడారు.అవార్డు స్వీకరించిన అనంతరం దిర్శనం శంకర్ మాట్లాడు తూ... ఇది నాకు వృత్తి మాత్రమే కాదు.సామాజిక బాధ్యత అని అన్నారు. సమాజం మేల్కొనకపోతే నా కలం నిశ్శబ్దంగా ఉండదు.కలల కోసం కాళ్లు కదలాలి,సమస్యల కోసం పదాలు పలకాలి.నవసమాజ నిర్మాణానికి నా అక్షరాలు నక్షత్రాలై వెలగాలన్నదే నా తపన అని అన్నారు.తాను నిరంతరం తనను తాను మెరుగుపరుచుకుంటూ, కొత్త కాంతులను వెతుక్కోవడమే తన ప్రయాణమని పేర్కొన్నారు.కాలాన్ని జయించే ధైర్యమే నా ధ్యేయం. నా అక్షరాలు అలంకారాలు కావు. అవి ఆత్మసాక్షి. ఒక్కొక్క అక్షరం భావాన్ని రగిలించాలి, ఒక్కొక్క పదం మార్పుకు దారి తీయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం జాతీయ సమైక్యత, సామాజిక చైతన్యం, సృజనాత్మ కతకు ప్రతీకగా నిలిచిందని పాల్గొన్న అతిథులు అభి ప్రాయ పడ్డారు. మాజీ జడ్జీలు, ప్రముఖులు, కేంద్ర మాజీమంత్రులు, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనమండలి స్పీకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలే దేశానికి పునాది

**• షాద్‌నగర్‌లో జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**• భారత రాజ్యాంగమే దేశ బలం : బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** బీసీ సేన రంగారెడ్డి జిల్లా కార్యాలయం షాద్‌నగర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు.



200 సంవత్సరాల బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం సాధించిన తరువాత దేశాన్ని సరైన దిశలో నడిపించేందుకు రాజ్యాంగం అవసరమైందని, అందుకోసం 247 మంది సభ్యులతో రాజ్యాంగ రచనా కమిటీ ఏర్పడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగం రూపొందించబడిందని తెలిపారు.ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛలను కల్పించే విధంగా భారత రాజ్యాంగం రచించబడిందని చెప్పారు.నేడు మనం స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామంటే రాజ్యాంగం ఇచ్చిన హక్కులే కారణమని పేర్కొన్నారు. ఇతర దేశాల రాజ్యాంగాలతో పోలిస్తే, భారత రాజ్యాంగంలో సవరణలకు అవకాశం ఉండటమే దాని ప్రత్యేకతగా వివరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సుప్ప ప్రకాష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ టౌన్ ఇంచార్జ్ జయ శ్రీకాంత్, టౌన్ అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి, షాద్‌నగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి పద్మ, నాలుగో వార్డు అధ్యక్షురాలు అనసూయ, మూడో వార్డు అధ్యక్షురాలు శారద, ప్రధాన కార్యదర్శి బాలామణి, 17వ వార్డు అధ్యక్షురాలు యాదమ్మ, 22వ వార్డు అధ్యక్షురాలు విజయలక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి హైస్కూల్లో 77వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు నాగేశ్వర్**







**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాలలో ని విద్యార్థిని,విద్యార్థులకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మరియు పాఠశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది.ఈ కల్చర్ ప్రోగ్రాం లో భాగంగా దేశభక్తి గేయాలతో పాటు, సంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులతో క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఘనత దినోత్సవం వేడుకలు విద్యార్థిని, విద్యార్థులను మరియు విద్యార్థిని తల్లిదండ్రులను అలరించడం జరిగింది. ఈ ఉత్సవంలో భాగంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్పంచుకోవడం జరిగింది.

# యువ ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ఘనంగా నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026

**• తొలి శాసనసభ స్పీకర్ మధుసూదన చారి, కేంద్ర మాజీ మంత్రి వర్యులు వేణుగోపాల చారి చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

**• అవార్డులు అందుకున్న లింగంధన సర్పంచ్ నాగిళ్ల వెంకటయ్య, వార్డు సభ్యురాలు రాధిక, జర్నలిస్ట్ శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** యువ ఆర్ట్స్ థియేటర్ సంస్కృతిక, సామాజిక సేవ సంస్థ 23వ వార్షికోత్సవం సందర్భంగా.. రిపబ్లిక్ డే పురస్కరించుకొని "నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, ప్రతిపక్ష నేతగా సేవలందించిన డా. ఎన్. మధుసూదన చారి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు డా. వేణుగోపాల చారి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ దేశంలో జాతీయ ఐక్యత, సామాజిక సమానత్వం, సేవా భావనతో నిరంతరం పనిచేసే వ్యక్తులను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా సమాజ హితానికి అంకితభావంతో సేవలందిస్తున్న జర్నలిస్టులను, ప్రజాప్రతినిధులను సన్మానించడం గర్వకారణమని తెలిపారు.సమాజ హితాన్ని లక్ష్యంగా చేసుకుని వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు అవార్డులు అందజేశారు.ఉపాధ్యాయుడిగా విద్యతో పాటు సామాజిక సేవల్లో చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలిచిన నాగిళ్ల వెంకటయ్య కు ఈ సందర్భంగా అవార్డు ప్రధానం చేశారు.అలాగే ఎన్జీవో రంగంలో నిరంతర సేవలతో గుర్తింపు పొందిన రాధికకు, సామాజిక అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్నందుకు గాను అవార్డు అందించారు.జర్నలిజం వృత్తిలో సమాజాన్ని మేల్కొల్పేలా, ప్రజా సమస్యలపై గళం విప్పుతూ ప్రభావవంతమైన కథనాలు రాస్తున్న జర్నలిస్టు దిర్శిణం శంకర్ ప్రత్యేకంగా సత్కరించి అవార్డు అందజేశారు.ఇక ఎన్జీవో రంగంలో సేవా కార్యక్రమాలను విస్తరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నాగరాజుకు కూడా ఈ సందర్భంగా అవార్డు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో లింగంధన గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకయ్య,వార్డు సభ్యురాలు రాధిక, జర్నలిస్టు శంకర్‌లకు వారి విశిష్ట సేవలను గుర్తించి "నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026"ను ప్రదానం చేశారు.సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తూ... ప్రజల గొంతుకగా నిలిచే పాత్రికేయుల సేవలు సమాజానికి మార్గదర్శకమని కొనియాడారు.



# రాజ్యాంగం అంటే కాగితం కాదు.. కోట్లాది భారతీయుల జీవన నాడి

- రాజ్యాంగ విలువల పునరంకితం
- నేడు 77వ రిపబ్లిక్ డే
- ఉత్సవం కాదు.. ఆత్మపరిశీలన సమయం
- మీడియా పాత్ర - ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు
- డా.తనుగుల జితేందర్ రావు,సీనియర్ జర్నలిస్ట్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి26:** జనవరి 26 భారత క్యాలెండర్‌లోని ఒక సాధారణ తేదీ మాత్రమే కాదు అది భారత గణతంత్రానికి నైతిక, రాజ్యాంగ పునాది. 1950లో ఇదే రోజున భారతదేశం అధికార శక్తి ఆధారంగా కాకుండా రాజ్యాంగాధికారంతో పాలితమవాలని నిర్ణయించుకుంది. అందుకే గణతంత్ర దినోత్సవం ఉత్సవం మాత్రమే కాదు ఆత్మపరిశీలనకు, బాధ్యతకు,రాజ్యాంగ విలువల పట్ల పునఃనిబద్ధతకు సూచిక. **రాజ్యాంగమే దిశానిర్దేశం:** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ప్రజాస్వామ్య పతనం, సంస్థాగత బలహీనతలు,సామాజిక విభజనలను ఎదుర్కొంటున్న ఈ సమయంలో భారతదేశాన్ని ఏకతాటిపై నిలిపే అసలైన శక్తి రాజ్యాంగమేనని 2026 గణతంత్ర దినోత్సవం గుర్తుచేస్తోంది.వలస పాలన దోపిడీ,సామాజిక అన్యాయాల అనంతరం రూపొందిన ఈ రాజ్యాంగం,విభిన్నతలతో నిండిన దేశానికి దిశానిర్దేశం చేసే జీవంతమైన పత్రం. **మహత్తర సాధన:** స్వాతంత్ర్య పోరాటం భారతదేశానికి స్వేచ్ఛను అందించింది రాజ్యాంగం దిశను ఇచ్చింది.డా.బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగ సభ రూపొందించిన ఈ పత్రం హక్కులతో పాటు కర్తవ్యాలు, స్వేచ్ఛతో పాటు క్రమశిక్షణ, అధికారంతో పాటు బాధ్యతను సమతుల్యం చేసింది.ఆ కాలంలోనే సార్వత్రిక ఓటుహక్కు ఇవ్వడం చారిత్రాత్మకమైన ధైర్య నిర్ణయం. **ప్రశ్నించుకోవాల్సిన సమయం:** రాజ్యాంగం కాగితాలపై కాదు ఆచరణలోనే జీవిస్తుంది. సంస్థలు స్వతంత్రంగా పనిచేస్తున్నాయా? భిన్నాభిప్రాయాలకు గౌరవం ఉందా? హక్కులు సమానంగా అమలవుతున్నాయా? అని గణతంత్ర దినోత్సవం మనల్ని ప్రశ్నిస్తుంది. **ప్రదర్శనలకే పరిమితమా?:** రాజపథ్‌పై జరిగే పరేడ్ భారత సైనిక శక్తి, సాంస్కృతిక వైవిధ్యం, ఏకతను ప్రతిబింబిస్తుంది. కానీ ఆ ప్రతీకలు రాజ్యాంగ విలువల రక్షణ లేకుండా నిలబడితే, అవి ఖాళీ ప్రదర్శనగానే మిగులుతాయి. నిజమైన దేశభక్తి నినాదాల్లో కాదు రాజ్యాంగానికి విధేయతలో ఉంటుంది.సంస్థలను బలపరచడం, వాటి పరిమితులను గౌరవించడం, శ్రీప్రజాస్వామ్య మర్యాదలను కాపాడడమే గణతంత్రానికి నిజమైన గౌరవం. **మీడియా పాత్ర - ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు:** నేటి భారత ప్రజాస్వామ్యం ఒక సున్నిత దశలో ఉంది. బలమైన ప్రజాస్వామ్యం విమర్శలకు భయపడదు. నిర్మాణాత్మక విభేదాలు దేశద్రోహం కాదు అవి ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు.అదే సమయంలో స్వేచ్ఛాయుత మైన మీడియా లేకుండా ఏ గణతంత్రం నిలవదు. **అధికారాన్ని ప్రశ్నించడం:** అణగారిన వర్గాల గొంతుకగా నిలవడం. ప్రజలకు నిజాన్ని అందించడం. నేడు రాజకీయ ఒత్తిళ్లు,కార్పొరేట్ ప్రభావం, తప్పుడు సమాచారంతో జర్నలిజం సంక్షోభాన్ని ఎదు ర్కొంటోంది. జర్నలిజం విశ్వసనీయత కోల్పోతే ప్రజాస్వామ్యం దెబ్బతింటుంది. **యువతే రక్షకులు:** భారతదేశం యువ దేశం. యువత గణతంత్రానికి లాభదారులు మాత్రమే కాదు రక్షకులు కూడా గణతంత్ర దినోత్సవం యువతను రాజ్యాంగాన్ని చదవడానికి,అన్యాయాన్ని ప్రశ్నించడానికి, ప్రజాస్వామ్యంలో సక్రియంగా పాల్గొనడానికి ప్రేరేపించాలి.రాజ్యాంగ అవగాహన లేని యువ శక్తి కూడా ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారవచ్చు. **ప్రతిరోజూ రక్షించబడాలి:** గణతంత్ర దినోత్సవం ఒక ఆచారం కాదు అది హెచ్చరిక, సంకల్పం.భారతదేశ బలం ఏకరూపతలో కాదు 'ఏకత్వం'లో ఉంది. మౌనంలో కాదు 'సంభాషణ'లో ఉంది.అంధ విధేయతలో కాదు 'రాజ్యాంగంపై విశ్వాసం'లో ఉంది. జనవరి 26న త్రివర్ణ పతాకం ఎగిరే వేళ, న్యాయం కాపాడినప్పుడే, స్వేచ్ఛను రక్షించినప్పుడే దానికి నిజమైన అర్థం ఉంటుంది. గణతంత్రం ప్రతి సంవత్సరం ప్రకటించబడదు ప్రతి రోజూ రక్షించబడాలి.



# మీన్స్ హెల్త్ కేర్ సెంటర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

- వయోవృద్ధులు,మానసిక రోగులకు సేవలు అభినందనీయం
- పేదలకు దుప్పట్ల పంపిణీ
- ముఖ్య అతిథిగా ఆర్టీఐ కమిషనర్ అయోధ్య రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి26:** ఉప్పల్‌లోని మీన్స్ మెంటల్ హెల్త్ కేర్ హోమ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సంస్థ డైరెక్టర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్ అయోధ్య రెడ్డి, ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ లింగరాజు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. **రెండు దశాబ్దాల సేవలు స్ఫూర్తిదాయకం:** ఈ సందర్భంగా ఆర్టీఐ కమిషనర్ అయోధ్య రెడ్డి మాట్లాడుతూ..మీన్స్ స్వచ్ఛంద సంస్థ గత 20 ఏళ్లుగా వయోవృద్ధులకు, గత పదేళ్లుగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్న వారికి నిరుపమానమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు.సమాజంలో మానసిక, శారీరక రుగ్మతలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. **నిరుపేదల సేవలో 'మీన్స్':** సంస్థ డైరెక్టర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ.. వృద్ధులకు, మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ లింగరాజు,డాక్టర్ లోకేష్, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.




## విద్యార్థులు క్రీడలతో పాటు చదువులలో కూడా రాణించాలి

**తొలి అక్షరం/పులివెందుల జనవరి 26 :-** విద్యార్థులు క్రీడలతో పాటు చదవాలలో కూడా రాణించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, ధర్మవరం బ్రహ్మయ్య ధర్మవరపు బ్రహ్మయ్య,ఆంధ్రప్రభ నియోజకవర్గ ఇన్చార్జ్ మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లు, యూట్యూబర్ పులివెందుల హరి,ఆంధ్రప్రభ టౌన్ రిపోర్టర్ చక్కని హరి కుమార్,మురళిలు అన్నారు. సోమవారం వైయస్సార్ క్రీడా మైదానంలోని టర్ఫ్ గ్రౌండ్లో 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని హాకీ క్రీడాకారులకు ఫ్రెండ్లీ మ్యాచ్ లను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మధుసూదన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, యూట్యూబర్ హరి, చిక్కనిహరి,మురళి లు ముందుగా క్రీడాకారులను పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిపబ్లిక్ డే రోజున హాకీ క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు.క్రీడల వలన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు.అనంతరం హాకీ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు తోగుట్ల మధుసూదన్ రెడ్డి, బ్రహ్మయ్యలు సమకూర్చిన బహుమతులను మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,మురళి, యూట్యూబర్ హరి,చక్కని హరికుమార్ ల చేతులు మీదుగా బహుమతులను అందజేశారు.

# విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి






- జనాభా ప్రాతిపదికన టికెట్లు కేటాయించాలి
- అమరశిల్పి జక్కనాచార్య పేరిట అవార్డులు ఇవ్వాలి
- రాష్ట్ర స్థాయి సమావేశంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి26:** రాజకీయ పార్టీలన్నీ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణుల సామాజిక శక్తిని గుర్తించి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి కోరారు. ఆదివారం ఉప్పల్ భగాయత్ లో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన 40 మంది సర్పంచులు, 20 మంది ఉప సర్పంచులు, 50 మంది వార్డు సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను అతిథులు ఆవిష్కరించారు. **సంఖ్యాబలానికి తగ్గట్టుగా పదవులు:** ఈ సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ.. తెలంగాణ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర కీలకమైనదని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ చారి మాట్లాడుతూ...అసెంబ్లీలో తగినంత సంఖ్యాబలం లేకపోవడం వల్లే తమ డిమాండ్లు వెనుకబడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే మున్సిపల్, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన అన్ని పార్టీలు విశ్వబ్రాహ్మణులకు టికెట్లు కేటాయించాలని, బీసీ రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. **రామప్ప పేరిట పురస్కారాలు ఇవ్వాలి:** కర్ణాటక రాష్ట్రం తరహాలో తెలంగాణలోనూ అమరశిల్పి జక్కనాచార్య జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించి అవార్డులు ప్రధానం చేయాలని నేతలు కోరారు. ప్రపంచ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ శిల్పి రామప్ప పేరిట లేదా జక్కనాచార్య పేరిట ఏటా నంది పురస్కారాలను అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ లాల్కోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి,సంఘం ప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.